# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

*నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 20 ( ప్రజాజ్యోతి )*



బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కేజీబీవీ లక్ష్మణచందా పాఠశాలలో జిల్లా విద్యాశాఖ సహకారంతో ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఆదిలాబాద్

మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్

శుక్రవారం | 21 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5




## మెప్మాలో.... మెక్కుడేనా..?

## డబ్బే సంపాదనే...

# నా లక్ష్యం... డి.ఎం.సి. ?

2 లో..

◆ ఆదిలాబాద్ బ్యూరో, ప్రజాజ్యోతి

**రుణాల కోసం జనాలను తిప్పకుంటున్న వైనం.. ?**

**మూడు నెలలుగా సంఘాలను ముప్ప తిప్పలు పెడుతున్న ఆపరేటర్లు ..!**

ఆదిలాబాద్ పట్టణ పేదరిక నిర్మూలన పథకం సంస్థ (మె ప్మా) కార్యాలయంలో అవినీతి రోజుకో కొత్త పుంతలు తొక్కు తోంది. ఇప్పటికే ఎన్నో అవినీ తి ఆరోపణలు ఎదుర్కొంటున్న డి.ఎం.సి. తాజాగా రాంనగర్ కి సంబందించిన కార్తీక్ మరియు దుర్గ మహిళా సంఘాలను టార్గెట్ చేశారని తెలుస్తోంది. తన మాట వినడం లేదని, గ తంలో ఋణం పొందిన సంఘాలు కూడా ప్రస్తుతం ఆన్ లైన్ లో లేవంటూ ఇబ్బంది పె డుతున్నారని సంభందిత సం ఘ సభ్యులు వాపోతున్నారు. గత 3 నెలల క్రితం ఎం.సి.పి కోసం కార్యాలయానికి వెళితే ఆన్ లైన్ లో లేదంటూ దబా యిస్తున్నారని ఆరోపించారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలి పించండి

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**



2 లో...



# ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలుపరచాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**అభివృద్ధి, సంక్షేమ పథకాలు పై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి )*

ప్రభుత్వ పథకాలను పకడ్బందీ గా యుద్ధ ప్రాతిపదికన అమ లు పరచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో అభి వృద్ధి సంక్షేమ పథకాలను సమీ క్షించారు. ముఖ్యంగా త్రాగు నీరు, రైతుభరోసా, రేషన్ కార్డు లు, పైలెట్ ప్రజావాణి, ఎల్ ఆర్ ఎస్ , పవర్ స్విచ్ వేషన్, ఇందిరమ్మ ఇళ్లు , ఈఈపిసి సర్వే ఆఫ్ లెఫ్ట్ ఓవర్ హౌస్ హోల్డర్ 8 అంశాల పై సమీక్షిం చారు.

### రేషన్ కార్డులు

ప్రజా పాలనలో గానీ, గ్రామ సభల లో గాని రేషన్ కార్డు కోరకు దరఖాస్తు చేసుకున్న ట్లైతే వారు మరలా మీసేవ యందు

మిగతా 2 లో...

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి.





(మొదటి పేజీ తరువాయి... )

ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి బాలశక్తి నూతన ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి, జిల్లాలోని 57 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం ద్వారా ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్యం, నైపుణ్యాల పెంపు, క్షేత్ర పర్యటనలు వంటి అంశాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేయడానికి, అదనంగా ధర్మసేవ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారధ్యంలో ధ్యానం, యోగ, నైతిక విలువలతో కూడిన విద్య, ఆటలు, మార్షల్ ఆర్ట్స్ వంటివి జోడిస్తూ, విద్యార్థులను అన్ని అంశాల్లో పరిపుష్టం చేయడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతీ విద్యార్థిని ఉద్యోగం సాధించాకనే, తమ పెళ్లి గురించి ఆలోచించాలని, ఆలోచిస్తామని విద్యార్థినులు అందరిచేత ప్రతిజ్ఞ తీసుకున్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించారు. లెక్కలను చేయించి జవాబులు రాబట్టారు. అంతకుముందు కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు, ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర పౌండేషన్ ప్రతినిధి నిశాంత్ రెడ్డి, తహసీల్దార్ జానకి, ఎంపిడిఓ రాధా, విద్యాశాఖ అధికారులు పద్మ, యన్ ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి నవిత, ప్రత్యేక అధికారినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలి పించండి

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి )*



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిం చాలని ఆదిలాబాద్ పార్లమెం టు సభ్యులు గోడం నగేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభు త్వం పేద ప్రజల సంక్షేమం కు మారుమూల గ్రామీణ ప్రాంతా ల అభివృద్ధికి అదిక ప్రాదాన్య త ఇస్తుందని, ఆయన అన్నా రు. గురువారం ఖానాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఉమ్మడి అదిలాబాద్, నిజా మాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎ మ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమా వేశ కార్యక్రమానికి ముఖ్య అ తిథులుగా పార్లమెంట్ సభ్యు లు గోడం నాగేష్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జిలు, సీనియ ర్ నాయకులు , పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బే నా లక్ష్యం అంటున్న డి.ఎం.సి. ?


*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి )*

ఆదిలాబాద్ పట్టణ పేదరిక నిర్మూలన పథకం సంస్థ (మె ప్మా) కార్యాలయంలో అవినీతి రోజుకో కొత్త పుంతలు తొక్కు తోంది. ఇప్పటికే ఎన్నో అవినీ తి ఆరోపణలు ఎదుర్కొంటున్న డి.ఎం.సి. తాజాగా రాంనగర్ కి సంబందించిన కార్తీక్ మరియు దుర్గ మహిళా సంఘాలను టార్గెట్ చేశారని తెలుస్తోంది. తన మాట వినడం లేదని, గ తంలో ఋణం పొందిన సం ఘాలు కూడా ప్రస్తుతం ఆన్ లైన్ లో లేవంటూ ఇబ్బంది పె డుతున్నారని సంభందిత సం ఘ సభ్యులు వాపోతున్నారు. గత 3 నెలల క్రితం ఎం.సి.పి కోసం కార్యాలయానికి వెళితే ఆన్ లైన్ లో లేదంటూ దబా యిస్తున్నారని ఆరోపించారు. 2015 లో ఏర్పడిన సంఘం ఇప్పుడు ఆన్ లైన్ లో ఎందుకు లేదని ప్రశ్నిస్తే అడ్డగోలు సమా ధానాలు ఇస్తున్నారని సంఘ సభ్యులు అంటున్నారు. డబ్బు లు లేనిదే ఎం.సి.పి. లు చేయము మీకు దిక్కున్న చోట చె ప్పుకోండంటూ ఆపరేటర్ లు, సిబ్బంది సతాయిస్తున్నారని అనడం శోచనీయం. మహిళా సంఘాల బలోపేతానికి పని చేసే సిబ్బంది వారి రక్తం తాగ డానికి కూడా వెనకాడటం లే దు అంటే పరిస్థితి ఎలా తయా రైందో యిట్టె తెలుసుకోవచ్చు. కింది నుండి పై స్థాయి వరకు వాటాలు వేసుకునే సిబ్బంది నగదు చేతికి రాకపోతే నసు గుడెక్కువ అన్నట్టు తయారైం ది మెప్మా పరిస్థితి. రోజు చేయి తడపనిదే పని చేయని ఆపరే టర్లు ఆర్పీలను ఇబ్బందికి గురి చేస్తున్నారనే ఆరోపణలు ఉ న్నాయి. అయితే ఇటీవల ఓ ఆర్పీ కి డి.ఎం.సి. కి విషయం లో తేడా వచ్చేసరికి ఆమెకి సం బంధించిన సంఘాలకు అసలు రుణమే ఇప్పించాను అంటూ మొండికేయడం శోచనీయం. ఇదిలా ఉంటె మునిసిపల్ లో పనిచేసే సిబ్బంది కమ్యూనిటీ ఆర్గనైజర్ లు, పట్టన సమన్వ యకర్తలు ఉన్నారు. వారి వద్దకు వెళ్లి పనిచేసుకుందా మంటే వారిచ్చే సమాదానం మరో వి చిత్రం. సంఘానికి ఋణం ఇ ప్పించాలంటే సి.ఓ., టి.ఎం.సి. చాలు కానీ ఇటీవల సిబ్బంది డమ్మీగా తయారై డి.ఎం.సి. కి దాసోహం అంటున్నారు. అన్ని నిధులు ఒక చోటికి చేరినట్టు ఆపరేటర్, సి.ఓ., టి.ఎం.సి. ఇలా ఎవరైనా సరే షేర్ 40 :60 పద్దతిలో పంచుకోవాల్సిందే అ లా జరగకపోతే రుణాలు కట్ .. సిబ్బంది ఫట్ .. వారికి మెమోలు ఇవ్వడం బెదిరించడం స హజమే. ఇలాంటి స్థితిలో సి బ్బంది అందరు మూగ నోము పాటిస్తున్నారు.

**ఎం.సి.పి తయారీ పై డి.ఎం. సి. పెత్తనం ఏంటీ... ?**

మునిసిపల్ స్థాయిలో మహి ళా సంఘాలకు రుణాలు ఇ ప్పించడం అనేది ఆనవాయి తీగా వస్తున్న ఆచారంలా మా రింది. ఎందుకంటే జనాల అ మాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సిబ్బంది సంఘ సభ్యు లపై పెత్తనం చెలాయిస్తున్నా రు. ఇక కమ్యూనిటీ ఆర్గనైజర్ స్థాయిలో ఎం.సి.పి లు ప్రిపేర్ కావాలి కానీ ఆదిలాబాద్ లో మాత్రం అంతా జిల్లా సమన్వ యకర్త కనుసన్నల్లోనే కొనసాగుతుంది. అసలు లాగిన్ ఉం దేది ఒకరికి, పెత్తనం చేసేది మరొకరు. ఎందుకో ఇలా జరు గుతుంది ఆదిలాబాద్ లో అం టే చెప్పే మాట " చంటి గాడు లోకల్ " డి.ఎం.సి. స్థానికుడు తాను చెప్పిందే వేదం లా పని చేయాలని సిబ్బందికి వార్నింగ్ ఇస్తుంటారాయన. ఇలా ఆయ నతో గొడవలెందుకని సిబ్బంది అందరు ఆయన కనుసన్నల్లో పనిచేయడానికి సిద్ధమయ్యారని టాక్.. శివుని ఆజ్ఞ లేనిదే చీమ కూడా కుట్టదు అన్నట్టు డి.ఎం.సి. ప్రమేయం లేకుండా చీపురు పుల్లా కూడా కదలదు అక్కడ. అయన సంతోష పడి తే సిబ్బంది అందరికి సంతోష మే అందుకే ముందుగా ఆయన ఆపరేటర్లు , సి.ఓ. లు వారి వాటా తీసుకుంటారు. దొంగ గు రువ్వుకి భ్రష్టు శిష్యులుగా చ లామణి అవుతున్న మెప్మా సి బ్బంది ఆ మహిళలే గుణ పా ఠం చెప్పాలేమో... !

## ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలుపరచాలి





(మొదటి పేజీ తరువాయి... )

దరఖాస్తు చేసుకో వాల్సిన అవసరము లేదని, ఒక వేల ప్రజాపాలన లో గానీ, గ్రామ సభల లో గాని రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయని యెడల కొత్త రేషన్ కార్డ్ / కు టుంబ సభ్యుల పేర్లు చేర్చుట కోరకు మీసేవ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**త్రాగునీరు :-**

వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు సమ్మర్ యాక్షన్ ప్రణాళిక సిద్ధం చేయా లని, ఆర్ డబ్లు ఎస్ అధికా రులను ఆదేశించారు.ముఖ్యంగా ఎక్కడెక్కడ మరమ త్తులు అవసరం ఉన్నాయో గుర్తించాలన్నారు. ఏ హ్యాబి టెశన్ లో నీటిని ట్యాంకర్ల తో సరఫరా చేస్తున్నారో ఆ వివ రాలు కూడా నివేదిక రూపంలో ఇవ్వాలన్నారు. అలాగే త్రాగు నీటి సమస్యల పై ప్రత్యామ్నా య మార్గాలను ఏర్పాటు, ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి 21వ తేది వరకు మున్సిపల్, గ్రామ పంచాయితీ లలో ట్యాం కర్ల లో క్లీనింగ్, ఫ్లషింగ్, బ్లీచిం గ్ పౌడర్ క్లోరినేషన్ వేయాలని సూచించారు. ప్రతీ హ్యాబి టెశ న్ లో పకడ్బందీగా నిర్వహించాలని, లేనిచో చర్యలు తీసు కోవడం జరుగుతుందని తెలి పారు .క్రిటికల్ హ్యాభిటేశన్ వి వరాలు నివేదిక రూపంలో ఈ నెల 24 వ తేదీ లోగా సమర్పించాలని, శాశ్వత పరిష్కారానికి సంబందించిన వివరాలు సమ ర్పించాలని అన్నారు.అలాగే యూరియా సమస్య ఎక్కడైనా ఉందా అని అడిగి తెలుసుకొని యూరియా ఎంత ఉంది, ఇండెంట్ జీరో కాకముందే అ డ్వాన్స్ గా జాగ్రత్తలు పాటిం చాలని, ఎక్కడ కూడా యూరి యా సమస్యలు తలెత్తితే కఠి న చర్యలు తీసుకోవడం జరు గుతుందని హెచ్చరించారు.

**పైలెట్ ప్రజావాణి:-**

అన్ని ఎంపిడిఓ కార్యాలయం లో ఫెసిలిటీస్ సెంటర్లను ఏర్పా టు చేయడం జరిగిందని, ప్రతి రోజూ దరఖాస్తులను స్వీకరిం చాలని, అర్జిదారులు కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు సమర్పించే సమయం లో సి బ్బంది అర్జిదారులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. పైలెట్ ప్రజావాణి పై ప్రజల్లో ఇంకా. అవగాహన కలిగేందుకు స్వ యం సహాయక సంఘాల ద్వా రా అవగాహన కల్పించాలని తెలిపారు. రానున్న 5 నెలల వ రకు పైలెట్ ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని, గ్రీవెన్స్ రెడ్రెసల్ ఆఫీసర్లు ప్రత్యే క చర్యలు చేపట్టాలని, అర్జీదా రుల నుండి తీసుకున్న దరఖా స్తులను పబ్లిక్ హియరింగ్ కంటే ముందే అర్జిదారునితో సమస్య పై ఆరా తీయాలని, అలాగే యాక్షన్ టెక్ రిపోర్ట్ ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయా లనీ, వచ్చే పబ్లిక్ హియరింగ్ వారంలో 4 మండలాల్లో ఏర్పా టు చేయాలని, లాజిస్టిక్ ఆరెం జ్ మెంట్స్, ప్రిసైడింగ్, అసిస్టెం ట్ ప్రిసైడింగ్ అధికారులను ని య మించాలని, విజయ వం తంగా కొనసాగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు :-**

ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి మోడల్ హౌస్ ఇళ్లు 17 గ్రామా ల్లో ప్రారంభించారా, ఎప్పటి వరకు నిర్మాణ పనుల పురోగ తిని అని ఇంజనీరింగ్ వింగ్ ను అడిగి తెలుసుకొని, మోడల్ ఇళ్లు, మొదటి పేస్ లో ఎంపికైన ఇందిరమ్మ ఇళ్లు మార్చ్ 10 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.17 మండలాల లబ్దిదారులతో సంబంధిత అ ధికారులు సమావేశాలు నిర్వహించాలని, ఇంకా ప్రారంభం కానీ చోట వెంటనే ప్రారంభిం చాలని పేర్కొన్నారు.17 మం డలాల్లో 15 మండలాలు నిర్మా ణాలు చేపట్టి పనులు ప్రారం భించడం జరిగిందనీ, రెండు మండలాలు త్వరలో ప్రారం భించడం జరుగుతుందని తెలిపారు.

**పవర్ స్విచ్ వేశన్ :-**

కరెంట్ సరఫరా లో ఎలాంటి పిర్యాదులు, సమస్యలు రా కుండా చూడాలని ఎక్కడ కూ డా పవర్ కటింగ్ ఉండవద్దని తెలిపారు. ఏఈ, డిఈ లకు ఇంట్రక్షన్స్ ఇవ్వాలని అన్నారు. హెల్త్, మిషన్ భగీరథ లో ఎ లాంటి పవర్ కటింగ్ లేకుండా చర్యలు చేపట్టాలని,వేసవిలో విద్యుత్ లో అసౌకర్యం కలగ కుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన సేవకేంద్రం లో కు లగణన సర్వే లో వివరాలు ఇ వ్వని వారు ఉంటే వారి వివ రాలు తీసుకునే ముందు గతం లో సర్వే చేసిన వివ రాలు ఎం ట్రీ అయింది లేనిది చూడాలని, ఫామ్స్ అన్ని మీ సేవా కేంద్రం లో అందుబాటులో ఉంచాల న్నారు.ఎల్ ఆర్ ఎస్, రైతు భ రోసా, తదితర వాటిపై సమీ క్షించిన అనంతరం ప్రతీ పాఠ శాలలో యూనిఫాం అందించుటకు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, యూని ఫాం స్టిచింగ్ కొరకు డిజైన్ చేసి ఇవ్వడం జరుగుతుందని, మ్యాచింగ్, మ్యాచింగ్ గ్రూప్ చేసి ప్రతీ స్కూల్ కి వెళ్లి విద్యా ర్థుల మెజర్మెంట్ వారం లోగా తీసుకోవాలని , మార్చి మొద టి వారం లో క్లాత్ వస్తుందని , అంతకుముందు మెజార్మెంట్, కుట్టు మిషన్ ల పనితీరు, తదితర రెడీ చేసుకోవాలనీ ఆన్నారు. ఏపిఎం లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, ఆర్ డి ఓ వినోద్ కుమార్, జడ్పీ సీఈవో జితేందర్, 2 బెడ్ రూం ప్రత్యేక అధికారి భశవేశ్వర్ రావు, సం బంధిత జిల్లా అధికారులు, ఎం పిడిఓ లు, ఎం పి ఓ, తది త రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలి





నార్నూర్ ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )

ప్రైవేట్ కళాశాలలకు మించిన మెరుగైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థుల ను చేర్పించాలని నార్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో అధ్యాపకులు మండలంలోని పాఠశాలలో టీం లుగా తిరుగుతూ. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, పదో తరగతి పూర్తి చేసుకున్న తరువాత విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు ప్రభుత్వ కళాశాలల్లో ఉన్న మెరుగైన వసతులను వివరించారు. ఉపకార వేతనాలు, ఉచిత పుస్తకాల అందజేత తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని వి ద్యార్థులను కోరారు. ఇట్టి అడ్మిషన్ డ్రై వ్ కళాశాల ఉపన్యాసకులు పి ఉదయ్ కుమార్, కే వెంకటరమణ, చదల నరేష్, ఎల్ సుజాత, డి సుజాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బాలి రామ్ రాథోడ్, ఉపాధ్యాయ బృందం కుమ్ర తనజీ,శ్రీనివాస్ రాథోడ్, విజ య్ కుమార్ పవర్, కవనకోకిల బంక ట్ లాల్ జాదవ్, కోడిపక సతీష్, జాద వ్ సంజయ్, పరుశురాం జాదవ్ ,దీప్ సింగ్ జాదవ్, పిడి రవిందర్ రాథోడ్ , కంప్యూటర్ ఐ సి టి మిలిం ద్ కాంబ్లే, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. నార్నూర్ స్థానిక జిల్లా పరిషత్ నా ర్నూర్ పాఠశాలలో అడ్మిషన్ డ్రైవ్ లో పాల్గొన్న హిందీ అధ్యాపకులు బాలాజీ కాంబ్లే,తెలుగు అధ్యాపకురాలు చాలూరు కార్ పుష్ప, వ్యాపార వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు హెచ్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

**– బోథ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా**

**– అభివృద్ధికి అన్నివేళలో అందుబాటులో అండగా ఉంటా**

**– కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్**





బోథ్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )

బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో గురువారం భక్తిశ్రద్ధలతో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో చట్ల ఉమేష్ తో కలిసి ఆడే గజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూబోథ్, నియోజకవర్గ కేంద్రం ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ముఖ్యంగా సాయి నగర్ కాలనీవాసుల ఐక్యత అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు గజేందర్ ను ఘనంగా సన్మానించారు. తదనంతరం సామాజిక కార్యకర్త సొసైటీ డైరెక్టర్ చట్ల ఉమేష్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపి



బోథ్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )

బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన ముస్కు రమేష్ రెడ్డి, దామెర్ల భీమ్ రెడ్డిల మాతృమూర్తులు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. దీంతో విషయం తెలుసుకున్న అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ గురువారం మృతి చెందిన ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి స్థలం పరిశీలించిన ఉత్సవ సమితి నాయకులు



నార్నూర్ ఫిబ్రవరి 20(ప్రజా జ్యోతి )

జిల్లా కేంద్రంలో ఈ నెల 24న నిర్వహించనున్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహణ స్థలాన్ని జయంతి ఉత్సవ సమితి అధ్యక్షుడు భీంరావ్ రాథోడ్ మరియు ప్రధాన కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పరిశీలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయంతి వేడుకల్లో సమాజ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వారితో పాటు జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం,పవన్ నాయక్, దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్ ధారవాత ప్రవీణ్ ప్రకాష్, గణేష్, సతీష్ ఆడే, చవాన్ శ్రీనివాస్,పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, సుభాష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తో బోథ్ ఎమ్మెల్యే భేటీ



బోథ్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని గురువారం హైదరాబాద్ లోని నంది నగర్ లోనీ నివాసంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ తెలుపుతూ తమ ప్రియతమ నేత కెసిఆర్ పలు విషయాలను పంచుకుంటూ మార్గ నిర్దేశకం చేస్తూ సూచనలు సలహాలను ఇచ్చినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గల్లో కష్టపడి పని చేయాలని సూచించినట్లు తెలిపారు. అలాగే శత శాతం మళ్ళీ మనమే అధికారంలోకి రావడం ఖాయమని, అందరిని ధైర్యంగా ఉండి పార్టీ కోసం నిరంతరం పనిచేయాలని సూచనలు చేసినట్లు తెలియజేశారు.

# ఘనంగా గురుకుల పాఠశాల వార్షికోత్సవం

బోథ్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )



బోథ్ మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ ఏ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఎల్ రమేష్, ఎస్సై ప్రవీణ్ కుమార్, పలువురు అధికారులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే క్రమశిక్షణతో అన్ని రంగాలలో రాణిస్తూ పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పేర్కొన్నారు. ముఖ్యంగా తమ చిన్నప్పటి చదువుకున్న జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు. అలాగే తల్లిదండ్రులు గురువుల పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని తెలిపారు. సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని ప్రతిదీ సాధ్యమేనని తెలియజేశారు. తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి సంగీత, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డిల్లీ బాట పట్టిన తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులు

### కేంద్ర విద్యాశాఖ మంత్రి తో ఆ యన నివాసంలో సమావేశం



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 20,( ప్రజాజ్యోతి )**

తమ సమస్యలు పరిష్కరిం చాలని, గత ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇ చ్చిన హామీలను నెర వేర్చాల ని ఆందోళన చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇక డిల్లీ బాట పట్టారు. వారి సమస్యల పట్ల తెలంగాణ ప్రభుత్వం ఏమా త్రం పట్టించుకోలేకపోవడం వల్ల ఇక ఫలితం లేదని భావిం చి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీ సుకెళ్లేందుకు ఢిల్లీకి పయన మ య్యారు. గురు వారం అదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ధర్మేంద్ర ప్రధాన్ ని కలవడానికి ఢిల్లీకి వెళ్లారు. మధ్యాహ్నం రెండు గంటలకి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని కలిసి తెలంగాణ రాష్ట్రంలో ని సమగ్ర శిక్ష ఉద్యోగులకు క్యాబి నెట్ సబ్ కమిటీ ద్వారా ఇచ్చే పే స్కేలు 40:60 రేషియో ప్రకా రం సెంట్రల్ గవర్నమెంట్ యొ క్క 60% రేషియోను ఇవ్వాలని కోరారు. దీంతో అందుకు మం త్రి కచ్చితంగా తెలంగాణ ప్ర భుత్వం చొరవ తీసుకొని పే స్కేల్ అమలు చేసి తమకు ప్రతిపాదనలు పంపిస్తే అందు కు తాము తప్పకుండా ఆమో దం తెలపడానికి సిద్ధంగా ఉ న్నామని చెప్పారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు అశోక్ ముస్తపురే, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ ర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ చారీ, రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్, మాధవ్, రాష్ట్ర సల హాదారు బీరం శ్రీధర్ రెడ్డి, రా ష్ట్ర నాయకులు సురేందర్, ర మేష్, సంధ్యారాని, రాజిరెడ్డి, సత్యనా రాయణ, భీం దు శ్రీ, ప్రియాంక, దీప్తి తదితరులు పా ల్గొన్నారు.

## ఎల్పిజి గ్యాస్ డీలర్లు వినియో గదారులకు ఈ కేవైసీ గురించి అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి )**



ఎల్పిజి గ్యాస్ డీలర్లు వినియో గదారులకు ఈ కేవైసీ గురించి అ వగాహన కల్పించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. ఎల్.పి. జి గ్యాస్ ఏజెన్సి డీలర్ల తో జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా గ్యాస్ లబ్ది దా రుని యొక్క ఈకెవైసి, నెట్ వ ర్క్ లేని గ్రామాలలో క్యాంపు పె ట్టి ఈ కె వై సి చేయడం, జిల్లా లో ఉన్న సమస్త ఎల్.పి.జి డీలర్లకు ,లబ్ది దారులకు తెలి య పర్చవలసిన వివరములు ఈ సందర్భంగా ఆయన వివ రించారు. సి.యం పైలెట్ ప్రాజెక్ట్ లో పబ్లిక్ హియరింగ్ జరుగే సమయంలో మీ ఏజేన్సీ కి సంభందించిన వారు అంద రూ తప్పకుండా హాజరు కావా లని, గ్యాస్ సిలిండర్ డోర్ డెలి వరీ చేసే సమయం లో ఈ కె వై సి చేసుకొమ్మని డెలివరీ బాయ్ లబ్దిదారునికి తెలియ చేయాల ని, గ్యాస్ రాయితీ రాని వారు సంభందిత గ్యాస్ ఏజేన్సీ లో దర ఖాస్తు చేసుకొమ్మని లబ్ది దారునికి తెలియచేయాలని అన్నారు. నెట్ వర్క్ రాని గ్రా మాలలో లబ్ది దారుల కొసం నెట్ వర్క్ వచ్చే పక్క గ్రామం లో క్యాంప్ పెట్టాలని సూచిం చారు. ఈ అంశాలను సంభం దిత గ్యాస్ ఏజేన్సీ వారు తు. ఛ. తప్పకుండ పాటించాలని ఆదేశించారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

**–స్వయం సహాయక సంఘాలకు పుస్తక నిర్వాణ పంచ సూత్రాలపై శిక్షణ కార్యక్రమం**

**–నాబార్డ్ సహాయ సౌజన్యంతో**

**–బ్యాంకు లావాదేవీలపై సభ్యులు అవగాహన ఉండాలి**

**–టిజీబీ బోథ్ బ్యాంక్ మేనేజర్ నాగ ఫణిందర్**





**బోథ్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి )**

స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతినెల సమావేశంలో పంచ సూత్రాలను పాటించే సంఘాలని మంచి సంఘాలుగా గుర్తించడం జరుగుతుందని. ప్రతి సంఘ సభ్యురాలకు బ్యాంక్ లావాదేవీలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని బోథ్ టిజిబి బ్యాంక్ మేనేజర్ నాగ ఫణిందర్ అన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు సంఘం లీడర్లకు పుస్తక నిర్వహణ ఆర్థిక అక్షరాస్యత పై నాబార్డ్ వారి సౌజన్యంతో బోథ్ మండల్ పోచ్చేరా గ్రామంలో గురువారం మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ నాగ ఫణింద్ర మాట్లాడుతూ పంచ సూత్రాలు సూత్రాలు అంటే సంఘానికి గుండె కాయ లాంటివి అని మనిషి బ్రతకడానికి గుండె ఎంత అవసరమో సంఘాలు సక్రమంగా నడవడానికి ప్రతి సంఘానికి పంచ సూత్రాలు అంతే ముఖ్యమని అన్నారు. . ప్రతి సంఘం సభ్యురాలు లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని ఇతర వ్యక్తులపై లావాదేవీల కోసం ఆధారపడి వద్దని కోరారు. లావాదేవులపై ఇతరులపై ఆధారపడితే మోసపోవడం జరుగుతుందని డబ్బుల విషయంలో ఎవరికి నమ్మకూడదని ఎవరి లావాదేవుల వారే చేసుకోవడం ఉత్తమమని అన్నారు. ప్రతి నెల సమావేశాలు పొదుపు లు చేయడం వసూలు చేయడం వసులైన డబ్బులు అంతర్గత అప్పులు ఇవ్వడం పుస్తక నిర్వహణ కచ్చితంగా నిర్వహించుకోవాలని అన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు సిఆర్పి ప్రేమల మాట్లాడుతూ సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరాలు వల్ల నేటి కాలంలో చాలా మంది మోసపోతున్నారు సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయి ఏ విధంగా మోసపోతున్నారు అనే విషయాలపైన మహిళలకు అవగాహన కల్పించారు అపరిచిత వ్యక్తులు బయట నుంచి ఫోన్ చేసే వారిని నమ్మకూడదు అని ఓటీపీ గాని లేకపోతే మీ అకౌంట్లో డబ్బులు వేశామని లేకపోతే మీకు లక్కీ డ్రా ద్వారా డబ్బులు వచ్చాయని వస్తున్నాయని మోసం చేస్తున్నారని అటువంటి మోసాలు భారీనా పడకుండా ముందు జాగ్రత్తగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు ఎవరైనా ఫోన్ చేస్తే వారికి ఎటువంటి సమాచారం కానీ ఓటీపీ కానీ ఇవ్వకూడదని ఏ మేనేజర్ ఏ ఫీల్డ్ ఆఫీసర్ ఎవరు కూడా మనకు ఫోన్ చేసి ఓటిపి అడగరని. ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. బోథ్ ఎపీఎం మాధవ్ మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు ఇన్సూరెన్స్ పథకంలో ఇన్సూరెన్స్ పథకంలో చేరి జీవితానికి భద్రత కల్పించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రీమియంతో ఈ పథకంలో జీవిత బీమా చేసుకోవాలని అన్నారు. జీవిత బీమా ఇన్సూరెన్స్ పథకంలో చేరడానికి 18 నుంచి 50 సంవత్సరాలు లోపు ఉన్న మహిళలు బ్యాంక్ ఖాతా కలిగి ఉండి అదే బ్యాంకులో రూ. 436 తో ఇన్సూరెన్స్ చేసుకుంటే సహజ మరణానికి ఈ ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందని అన్నారు. 50 నుంచి 70 సంవత్సరాలకు వయసు ఉన్న మహిళలు కేవలం 20 రూపాయలు ప్రీమియం కడితే ఈ ఇన్సూరెన్స్ పథకం ప్రమాదవశాత్తు చనిపోయే పథకానికి మాత్రమే వర్తిస్తుందని ఈ విధంగా మరణించిన వారికి రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా కింద కేంద్ర ప్రభుత్వం నామినీకి చెల్లిస్తుందని అన్నారు. రెండు ఇన్సురేట్లో కవర్ అయి ఉంటే వారికి నాలుగు లక్షల బీమా వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలికి ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేస్తుందని వర్తింపజేస్తుందని సంఘంలో ఉన్న సభ్యురాలు చనిపోతే ఆమె మీద ఉన్న అప్పులకు ఇన్సురేసు ఉంటుందని ఆమెపై ఉన్న అప్పుని బ్యాంకు వారికి ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. ప్రమాదవశాత్తు మహిళా చనిపోతే ఆ కుటుంబ నామినీకి పది లక్షల రూపాయల బీమా ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. మరి ఇతర విషయాలపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ అకౌంటెంట్ ఆనంద్ సిసి విజయలక్ష్మి వివో ఏలు స్వామి సాయిలు స్వయం సహాయక సంఘ సభ్యులు సంఘం లీడర్లు పాల్గొన్నారు.

## రాక్షస పాలనలో తెలంగాణ మళ్ళి చిక్కుకుంది

### బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనం గా తెలంగాణ బిల్ పాస్ దినో త్సవం





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి )**

తెలంగాణ రాష్ట్రం మళ్ళీ రాక్ష స పాలనలో చిక్కుకుందని టి ఆర్ఎస్వి నాయకులు పేర్కొ న్నారు. తెలంగాణ ప్రజల కళ, సహకారం దిశగా ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర ఏర్పాటుకు మాజీ ము ఖ్యమంత్రి కేసీఆర్ తెలం గాణ ఉద్యమాన్ని చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వం చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుందని ,ది బిల్ ఇస్ పాస్ అనేలా ప్రజల కలను సహకారం చేసిన రోజుగా గుర్తు చేస్తూ బిఆర్ఎస్ శ్రేణులు సం బురాలు జరుపుకున్నారు. మా జీ మంత్రి జోగు రామన్న ఆదే శానుసారం గురు వారం జిల్లా పార్టీ కార్యాల యంలో బి ఆర్ ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వ ర్యంలో తెలంగాణ తల్లి విగ్రహా నికి పాలాభిషేకం చేశారు. పూ ల మాలలు వేసి పుష్పాంజలి సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు బిల్ పాసైన రోజుని గుర్తుచేస్తూ జై తెలంగా ణ అంటూ నినాదాలతో హోరె త్తించారు. అనంతరం మెట్టు ప్ర హ్లాద్ మాట్లాడుతూ ప్రత్యేక తె లంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు తెలంగాణ ప్రజల కళ, సహకారం దిశగా యావత్ తెలంగాణ సంబరాలు చేసుకో వడం జరుగుతుందన్నారు. అ లాగే ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పా టు చేసుకొని తెలంగాణ ప్రజల సంక్షేమం ఆరోగ్యం అభివృద్ధి దిశగా ముందుకు పోవడం జరిగింద న్నారు. నేడు మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వం మోస పూరిత హామీలతో తెలంగాణ ప్రజలను తీవ్ర సంక్షోభంలో నె ట్టేస్తుందన్నారు.. తెలంగా ణ లో రాక్షస పాలన కొనసాగు తుందని ప్రజలు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కోవడం పై మరోసా రి బిఆ ర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో ఉద్యమాలు చేపట్టి బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ ప్రభు త్వ వ్యతిరేక విధానాలను అడ్డుకుంటామని హెచ్చరించా రు. ప్రజలు మళ్ళీ కేసీఆర్ ప్ర భుత్వాన్ని కోరుకుంటున్నారని త్వరలో ప్రజలు కాంగ్రెస్ ప్రభు త్వానికి బుద్ధి చెప్పేందుకు సి ద్ధంగా ఉన్నార న్నారు. ఈ కా ర్యక్రమంలో నాయకులు సా జిదుద్దీన్, బుట్టి శివ, దమ్మపా ల్,బట్టు సతీష్, దాసరి రమేష్, ముత్యాల రమేష్, మౌర్య సు రేందర్, ప్రశాంత్, ఉగ్గె విట్టల్, వినోద్, అంజత్, షోయబ్ ఖా న్, ముఖిమ్, తదితరులు పా ల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కంకణ భక్తులు కావాలి

### కంది శ్రీనివాస్ రెడ్డినేతృత్వంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

*ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి)*





పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించే బాధ్యతను ప్రతి కార్యకర్త తీసుకోవాలని ప్రతి ఒక్కరిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు బాధ్యత ఉందని కాం గ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురు వారం కంది శ్రీనివాస్ రెడ్డి నేతృ త్వం లో ఎన్ని కల్లో అనుస రిం చిన వ్యూహాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి కరీం నగర్, ఆదిలాబాద్ నిజా మాబాద్, మెదక్ జిల్లాల కాంగ్రె స్ పార్టీ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరి విజయాన్ని ఒక చాలెంజింగ్ గా తీసుకుని పని చే యాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. తన క్యాంపు కార్యాలయం ప్రజా సే వాభవన్ లో నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎ మ్మెల్సీ ఎన్ని కల్లో అనుసరిం చాల్సిన వ్యూ హాలపై పెద్ద ఎ త్తున హాజరైన శ్రేణు లకు దిశానిర్దేశం చేశారు. తన క్యాంపు కార్యాలయ సిబ్బందితో నియోజ కవర్గంలో ఉన్న దాదాపు 8వేల మందికి పైగా పట్టభద్రలకు ఫో న్ చేసి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయ వేయ వలసిందిగా కోరినట్టు చెప్పా రు. ప్రతీ పట్ట భద్రుడిని కలసి ఓటు అభ్యర్థించాలన్నా రు.ఒక ప్రణాళిక బద్ధంగా వెళ్తూ ఓట్లు సాధించాలన్నారు.ముఖ్యంగా తమవద్ద ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితా ప్రకారం వారి వారందరిని కలిసే విధంగా పని చేయాలన్నారు. ఆదిలాబాద్ పట్టణం తో పాటు ప్రతి మండ లం,గ్రామంలో పట్టభద్రుల వివ రాలు సేకరించడం జరిగిందని, ఇంటింటికి వెళ్లి వారం దని కలి సి ఓట్లు అడగాలన్నా రు. ఈ ఐ దు రోజులు చాలా కీలకమ ని చెప్పారు. ఒక పద్ధతి ప్రకారం వెళితేనే విజయం సాధ్యమ న్నారు. పోలిం గ్ బూతుల వారీ గా ఇంచార్జీలు కష్టపడి పని చేయలన్నారు. నియోజక వర్గం లోని ప్రతీ గ్రామంలో గల పట్ట భద్రుల వివరాలు తెలుపు తూ ఆయా గ్రామాల ముఖ్యనే తలు ఇంచార్జీల బాధ్యతలను వివరించారు. ప్రతీ ఇంటికి పో లింగ్ స్లిప్పులతో పాటు కరపత్రాలు పంచాలన్నారు. పోలిం గ్ బూతుల వివరాలను చదవి వినిపించారు. కాంగ్రెస్ పార్టీ ఎ మ్మెల్సీ మేనిఫెస్టోలో ని అంశా లు సకాలంలో జాబ్ క్యాలెం డ ర్ అమలు, గ్రంధాలయాల పు నరుద్ధరణ ,విశ్వవిద్యాలయాల అభివృద్ధి, పాత పెన్షన్ విధానం అమలు, అంతర్జాతీయ క్రీడా ప్రాంగణం, ప్రైవేట్ ఉద్యోగుల కు బాసట, న్యాయవాదుల రక్ష ణ చట్టం, మోడల్ స్కూళ్లు, కేజీబీవీ, గురుకుల టీచర్ల సమ స్యల పరిష్కారం, నిరుద్యోగుల ఉపాధి కల్పన లాంటివాటిని ప్రతీ గ్రాడ్యుయేట్ కు వివరిం చాలన్నారు. ఇలా ప్రతీ నాయ కుడు కార్యకర్త నరేంద రన్న విజయం కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. మంచి మేధా విని చట్టసభకు పంపితే ఆయ న ఇచ్చిన హామీలన్ని నెరవేరు స్తారన్నారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజ క వర్గంలోని అన్ని మండలాలు గ్రామాల నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల అభ్యున్నతికి సిపిఐ పనిచేస్తుంది

### ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ముందుకు సాగుతాం

### స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలలో సిపిఐ పోటీకి సిద్ధం

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్

*రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):*






నిరంతరం ప్రజల అభ్యున్నతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల పక్షపాతిగా సిపిఐ పార్టీ పని చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. గురువారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925లో కాన్పూర్లో ఆవిర్భవించిందని అన్నారు. ఈరోజు సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తుందని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల అభ్యున్నతికే అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన అనేకమంది ప్రాణాలను సైతం లెక్క చేయలేదన్నారు.ఈ సందర్భంగా ప్రజల కోసం పనిచేసిన పి నరసయ్య కార్మిక వర్గం కోసం ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటే పేద ప్రజల వికాసం కాకుండా కార్పొరేట్ కంపెనీల వికాసం మాత్రమే దేశంలో కొనసాగుతుందని విమర్శించారు.సంపద సృష్టికర్తలు కార్మికులు అయితే ఆ కార్మికులు హక్కులు లేకుండా చేసింది బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు. రైతు చట్టాలు మార్చి రైతులకు హక్కులు లేకుండా చేసింది బిజెపి ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్, నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్, మిట్టపల్లి శ్రీనివాస్, ఇప్పకాయల లింగయ్య,సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామెర దుర్గరాజ్, వనం సత్యనారాయణ, కమలమ్మ, నక్క వెంకటస్వామి, మేరుగు రాజేశం, కాదండీ సాంబయ్య, ఎన్.ఐ.ఎఫ్.డబ్ల్యూ మహిళ సంఘం జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ, నెన్నేల సమ్మయ్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, బోయపోతుల కొమురయ్య, తాళ్ళ వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### – మల్లిఖార్జున్, తహసీల్దార్ చెన్నూరు



*ప్రజాజ్యోతి ఫిబ్రవరి 20(చెన్నూరు)*

పదకొండేళ్ల క్రితం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన పట్టణ శివారులోని సర్వే నెం 863లో గల ప్రభుత్వ స్థలాన్ని పట్టణానికి చెందిన కొందరు అక్రమార్కులు కబ్జా చేసే ప్రయత్నం చేయగా గురువారం రోజున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశానుసారం చెన్నూరు తహసీల్దార్ మల్లిఖార్జున్ సిబ్బందితో కలిసి కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలంలో హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే ప్రయత్నం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించగా, అట్టి స్థలాన్ని పదకొండేళ్లుగా అక్రమార్కుల నుండి కాపాడుతూ వస్తున్నామని, ఈ ప్రభుత్వ హయాంలో అయినా తమ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే స్పందించి, ఇప్పటికైనా తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని చెన్నూరు పాత్రికేయులు కోరుతున్నారు.

## అబ్దుల్ అజీజ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం







*రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):*

రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ 57 వ జన్మదినం సందర్భంగా గురువారం స్థానిక తవక్కల్ పాఠశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి జనరల్ సెక్రెటరీ రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు సుమారు 70 మంది యువకుల నుంచి రక్తం సేకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేకరించిన రక్తాన్ని రక్తహీనత తల సేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు.అలాగే రామకృష్ణాపూర్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అబ్దుల్ అజీజ్ చే కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్, ప్రిన్సిపాల్ రామకృష్ణలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, గోపు రాజం, సత్యపాల్,ఎర్రబెల్లి ప్రేమలత – రాజేష్, బింగి శివ కిరణ్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, మహిళ నాయకురాలు దీప, కల్పన, పాత్రికేయులు, కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, హమాలి సంఘం సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ట్రాస్మా సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.